

కథ

# జరిమానా

కన్నడమూలం: కుం. వీరభద్రప్ప
అనువాదం: ఆర్. రామచంద్రరావు




ఆ రోజు సాయంత్రం ఆకాశం నల్లటి మబ్బులు కమ్మి వర్షపు రాకను సూచిస్తోంది. ఆగి వురిమే ఉరుములు నేలకు, నింగికి మధ్య 'శబ్ద సేతువు'ను నిర్మిస్తూ వుంటే తళుక్కుమనే తటిల్లతలు 'వెలుతురు వంతెన'ను నిర్మించే కార్యక్రమంలో నిమగ్నమై వున్నాయి.

బయట ఎన్నోపనులున్నా వర్షభయంవల్ల బయటికి వెళ్లకుండా ఇంట్లోనే వుండిపోయాను. అలా నేను ఇంట్లో వుండిపోవటం నా భార్య అన్నపూర్ణకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. వర్షం రావచ్చనే భ్రమ ప్రతిరోజూ వుండాలని ఆశిస్తూ, చిరుతిండి చేసి తెచ్చి నా ముందుంచింది. పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా జరిగిన ఆటపాటల పోటీల్లో పాల్గొని అలసిపోయిన పిల్లలు అప్పటికే నిద్రలోకి జారుకున్నారు. వారి ప్రక్కన గాలికి తెరుచుకున్న పుస్తకాల పుటలు పక్షిరెక్కల్లా పటపటమని కొట్టుకుంటున్నాయి.

ఉరుములు, మెరుపుల ఆర్భాటానికి హఠాత్తుగా కరెంటుపోయింది. బుడ్డిదీపాల్ని వెతికి శుభ్రం చేస్తూ వుండగా కరెంటు వచ్చి అంతలోనే మళ్లీ పోయింది. దాంతో దీపాలు వెలిగించటం అనివార్యమైంది. బుడ్డిదీపాలు వెలగడానికి మారాం చేశాయి. అయితే వాటి మొండితనం మా ఆవిడ ముందు పనిచేయలేదు. ఎలాంటి మొండితనాన్నైనా లొంగదీసుకోవటంతో సిద్ధహస్తురాలైన ఆమె ఆ బుడ్డిదీపాల్ని వెలిగించటంలో సఫలీకృతురాలైంది. అగ్గిపెట్టెలో ఒకే ఒక అగ్గిపుల్ల మిగలటంతో కరెంటు వచ్చినా బుడ్డిదీపాలు ఆర్పకుండా అలాగే వుంచాలని నిశ్చయించుకున్నాం. మనుష్యుల ఆధీనంలో కరెంటు, కరెంటు నియంత్రణలో మనుష్యులు లేరని తెలిసినా కరెంటు కోత, తదితర అవాంతరాల కారణంగా ఆమె ఉన్నట్టుండి దేశ ఆర్థికవ్యవస్థ పట్ల మండిపడసాగింది. ఆమె కేవలం పట్టభద్రురాలే అయినా ప్రతిభాన్విత ఆర్థిక నిపుణురాలుగా మాట్లాడుతున్న ఆమెను భార్యగా పొందిన నేను అదృష్టవంతుణ్ణి అనుకున్నాను.

సామాజిక అసమానతకు ఆర్థిక వ్యవస్థే కారణమని ఆమె, వర్ణవ్యవస్థే కారణమని

నేనూ మొండిగా వాదిస్తూ, దేశస్థాయి నుంచి కుటుంబ స్థాయికి దిగజారాం. ఇతరులకు ఈర్ష్య కలిగించేంత జీతాన్ని అందుకుంటున్నా నెలాఖరులో చిల్లర కాసులక్కూడా జేబులు తడుముకోవాల్సిన పరిస్థితికి కారణాలు వెదకసాగాం. కొద్దిసేపట్లోనే పరస్పరం నిందించుకోసాగం. మాటలతోటే ఆర్థిక స్థితిగతులను జల్లెడ పట్టసాగాం. అయితే జల్లెడకున్న రంధ్రాలూ రానురానూ పెద్దవై మాటలకు ఎలాంటి అర్థాలే లేకుండాపోయాయి. 'స్కూలొదిలాక క్లబ్బు గిబ్బు అంటూ బయటికి వెళ్లకుండా ఇంట్లోనే వుంటే సంపాదనలో కొంత వెనకేసి ఆర్థికంగా మనం కూడా తల ఎత్తి తిరిగే స్థితికి చేరవచ్చు' అంటూ ఆమె 'వేరుసెనగ నూనెలో కొలెస్టరాల్ పరిమాణం ఎక్కువగా ఉంటుంది. అందుకే తక్కువ ఖరీదైన సన్‌ఫ్లవర్ అయిల్ వాడమన్నాను. రుచికి ప్రాధాన్యత యిస్తున్నావే గాని పొదుపు పట్ల శ్రద్ధ వహించడం లేదు. పెరుగుతున్న ధరల్ని దృష్టిలో వుంచుకుని మన ఆహారవిధానాల్లో మార్పులు చేయాలి' అంటూ నేను వాదించుకోసాగాం. ఆమె గబుక్కున లేచి నుంచోని 'ఇన్ని కబుర్లు చెప్పే మీరు సిగరెట్టు త్రాగటం మానేశారా? బీరు తాగడం వొదిలేశారా? పిల్లలకు మంచి చదువులు చెప్పించడానికి చేతకాదు. పోయిన ఉగాదిలో ఓ చీర కొనిచ్చారు. చిరుగులు వడ్డ ఆ చీరనే నేను కుట్టుకుని కట్టుకోవడం ఏనాడైనా మీ కంట పడిందా? అంటూ ఆమె విసురుగా అటువేపు తిరిగి పడుకుంది.

మూడవకాన్పు తరువాత దిగజారిన కుటుంబ ఆర్థిక పరిస్థితికి మెరుగు పరచే ఉద్దేశ్యంతో కొన్ని కఠినచర్యలు చేపట్టిన ఆమె కొద్దిసేపట్లోనే పసిపిల్లలా నిద్రలోకి జారుకున్నట్టు అనిపించింది. ఆమె మనసును గాయపరిచినందుకు నన్ను నేను తిట్టుకుంటూ వచ్చుటి ఆమె నుదుటి మీద ముద్దుపెట్టి ఏదో నవల చదవడంలో మునిగాను.

దోమల బెడదకు పిల్లల పక్కమీద అటూ ఇటూ దొర్లుతూ ఉండటం వల్ల ఏకాగ్రతతో చదవడానికి సాధ్యం కాలేదు. మసకవెలుతురులోనే దోమ తెర వెతికి తెచ్చి కట్టాను. అలిగి అటు తిరిగి పడుకున్న ఆమెను నెమ్మదిగా దోమతెరలోకి లాగాను. ఇక స్వేచ్ఛగా ఓ సిగరెట్టు కాల్చొచ్చు అనుకున్నాను. అయితే అది సాధ్యపడలేదు. ఖాళీ సిగరెట్ ప్యాకెట్ వెక్కిరిస్తూ కనిపించింది. ఇంటిముందున్న చెట్టు వర్షంలో కంటే 'చీకటిలోనే' ఎక్కువగా తడిసి ముద్దగా కనిపిస్తోంది. అందులో స్థిరనివాసం ఏర్పరుచుకున్న పక్షులు తమ గూళ్లను గుర్తించలేక కంగారుగా అరుస్తూ ఆ వాతావరణానికి భయపు లేపనాన్ని పూయసాగాయి. నవల చదివే 'ఓర్పును' వాతావరణం అపహరించటంతో విచిత్రమైన ఆలోచనలతో సతమతమవ్వసాగాను.

సరిగ్గా అదే సమయంలో తలుపులు తట్టిన చప్పుడు వినిపించింది. ఓ క్షణం భయం వేసింది. తలుపులు తట్టడంలో పేరుపొందినవాళ్ల లిస్ట్ కళ్లముందు కదిలింది. అయితే వాళ్లెవరూ అయివుండరనిపించింది. అంతలో ఎవరో పిలుస్తున్నట్టు అస్పష్టమైన కంఠధ్వని బయటినుంచి వినిపించింది. అది బాగా పరిచితమైన కంఠస్వరమని అనిపించింది. చప్పుడు చేయకుండా తలుపుల దగ్గరికి వెళ్లి చెవులానించి జాగ్రత్తగా వినసాగాను. బయట ఎవరో మూలుగుతున్నట్లు బాధతో మెలికలు తిరిగి పోతున్నట్లు అర్థమయ్యింది. నా భార్యవేపు చూశాను. దోమతెరలో వున్న ఆమె మెలుకువలో వున్నదని సూచిస్తూ యిటువైపు తిరిగింది.



ధైర్యాన్ని పోగుచేసుకొని గడియతీశాను.

కొబ్బరికాయ పగులగొట్టినట్లు తలుపులు భళ్లున తెరుచుకున్నాయి.

'చీకటి గుడ్డు'లా వున్న యువకుడు గభాలున లోపలికొచ్చి తలుపులు వేసి గడియపెట్టాడు. అతనికి ఇరవై ఏళ్లుండొచ్చు. చెదిరిన జుత్తు, చిన్నగడ్డం, మెరుస్తున్న కళ్లతో వున్న ఆ యువకుడ్ని నఖశిఖ పర్యంతం చూశాను. అతను వేసుకున్న ముతక జుబ్బా, జీన్స్‌ప్యాంటు మురికితో చేసినట్టుగా వున్నాయి. నావైపు ఓ క్షణం తీక్షణంగా చూసి "నన్ను గుర్తుపట్టారా?" అన్నాడు.

ఆపాదమస్తకం పరిశీలనగా చూసి "లేదు" అన్నాను.

"సార్! నేను అశోక్..." అన్నాడు.

మనసులోలోతుల్నుంచి ఓ ఆకృతి లేచి ముందుకొచ్చింది. క్లాసులో మొదటి వరసలో కూర్చొని వొళ్లంతా చెవులు చేసుకొని శ్రద్ధగా వింటూ, అడిగిన ప్రతి ప్రశ్నకు సరియైన సమాధానం చెప్పే తెలివైన పిల్లవాడు అశోక్. అంత తెలివైనవాడైనా ఎప్పుడూ సంకోచంతో ముడుచుకుపోతుండేవాడు. నాలాంటి ఉపాధ్యాయులకు భయపడి సున్నాలు చుట్టేవాడు.

అప్పట్లో ఘోటక బ్రహ్మచారిగా వున్న నాకు ఎన్నెన్నో పనులు చేసిపెట్టేవాడు. సదరు మధ్యతరగతి కుటుంబ యువకుడిలా సదా కలల్లో మునిగివుండేవాడు. "నువ్వు గొప్ప డాక్టరు కావాలోయ్" అని నేనంటే, "అలాగేసార్" అనేవాడు. "నువ్వు గొప్ప ఇంజనీరు కావాలోయ్" అని అంటే "అలాగే మాస్టారు" అనేవాడు. నా ఊహను తల్లకిందులు చేస్తూ పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులతో పాసయి నాకెంతో ఆనందాన్ని కలిగించాడు. సహఉపాధ్యాయులకు, మిత్రులకు, విద్యార్థులకు స్వీట్‌లు పంచి ఆనందించాను. ఆ తరువాత వాడ్ని ఇంటికి తీసుకెళ్లి "చూడు బాబు" అంటూ మొదలెట్టి కాలేజీలో ఎలా మెలగాలో వివరించాను. నా మాటలను శ్రద్ధతో గంగిరెద్దులా వింటున్నాడని ఖాయపర్చుకున్న తరువాత నేను చేసిన స్వయంపాకాన్ని నా చేతులతో వడ్డించి వాడు తృప్తిగా భోజనం చేయడాన్ని కళ్లారా చూసి సంతోషించాను.

కొన్నాళ్ల తరువాత వాడు దిగులుగా ముఖం వేలాడేసుకొని నా దగ్గరకు వచ్చాడు. "కాలేజీలో చేరటానికి ఇంట్లో ఒప్పుకోవటం లేదు సార్. దయచేసి మీరొచ్చి నచ్చచెప్పండి" అంటూ వాడు కంట తడిపెట్టాడు. నేను వెంటనే వాడ్ని వెంటబెట్టుకుని వెళ్లాను.

పాతకాలం ఇల్లయినా ఆ యిల్లు విశాలంగా బందోబస్తుగా వుంది. ఇంట్లో గోడలనంతా గాంధీజీ మొదలు వీరేశలింగం పంతులు వరకూ చాలా మంది నేతల రంగుల ఫోటోలు వేలాడదీసి వున్నాయి. ఓవేపు గోడకు వంశవృక్షాన్ని గుర్తుచేస్తూ ఇంటి పెద్దల ఫోటోలు వేలాడుతూ వుంటే, మరోవైపు విష్ణుదశావతారాలను సూచించే కాలెండర్లు వేలాడుతున్నాయి. కొంతమంది అమ్మాయిలు కూచిపూడి నృత్యభ్యాసం చేయడం లోపలి గదిలోంచి వినిపిస్తోంది. వంటింట్లోంచి గుమగుమలాడుతూ వస్తున్న వంటకాల

సువాసనలు ముక్కుపుటాలను తాకుతూ
తం పలుకుతున్నాయి.

అశోక్ వాళ్ల నాన్నగారు చదువుతున్న పుస్తకంలోంచి తలఎత్తి, "పంతులుగారా! రండి రండి..." అంటూ ఆహ్వానించారు. మొదటిచూపులోనే వారు సంప్రదాయ నిష్ఠాగరిష్ఠులనిపించింది. నిత్యం కూచిపూడి నృత్యాభ్యాసం చేయడం వల్ల వయ్యారంగా కదిలే నడకతో, అల్చిప్పలవంటి కళ్లు కల ఓ స్త్రీ లైమ్‌జ్యూస్ తెచ్చి అందించింది.

నేత్రాలకు, జిహ్వాకూ హాయనిపించింది.

పరస్పరం కుశలప్రశ్నలు తర్వాత అశోక్ నాన్నగారితో కాలేజీలో చేరటం గురించి ప్రస్తావించాను. తమ పూర్వీకులు ఓరుగల్లు ప్రతాపరుద్ర గజపతి మహారాజు ఆస్థాన రాజపురోహితులుగా వుండటం మొదలు స్వాతంత్ర్యానంతరం ప్రజాప్రభుత్వం చేపట్టిన భూసంస్కరణ చట్టానుసారం తమ భూమిలో అధికశాతాన్ని దిగమింగిన ప్రభుత్వం గురించి సుదీర్ఘంగా వివరించారు. మిగిలినభూమి 'నాగలి' ముఖం చూడక బీడు పట్టటం వరకు చెప్పి తమ ఆర్థిక స్థితిగతులను సూక్ష్మంగా తెలియజేశారు. తమ కుమారుడు 'వైదికం' నేర్చుకుని కుటుంబానికి ఆధారం కావాలన్నది తన మనోభిలాష అని ఖరాఖండిగా చెప్పారు. స్తంభానికి ఆనుకొని నుంచున్న అశోక్ తండ్రి మాటలకు వాడిపోయింది. నిరాశను పులుముకున్న అతని ముఖాన్ని చూడగానే నా మనసు చివుక్కుమంది. సాహిత్యంపై నాకున్న అధికారాన్ని ప్రదర్శిస్తూ ఆయన్ను ఓ దారికి తెచ్చాను. అశోక్ కంటతడి పెడుతూ తులసీ కట్ట దగ్గర నుంచుని నావైపు చూశాడు. అతని వెన్నుతట్టి ధైర్యం చెప్పి సంతృప్తితో ఇంటికి మరలాను.



## బాలీవుడ్‌కు 'మరో' క్రికెట్‌వీరుడు!

బాలీవుడ్‌లో హీరోలుగా ప్రవేశించిన అజయ్ జడేజా, సలీల్ అంకోలాల అడుగుజాడల్లో మరో క్రికెట్ వీరుడు కూడా నడుస్తున్నాడు. అతనెవరో తెలుసా? లిటిల్ మాస్టర్ సచిన్ టెండూల్కర్. ఆశ్చర్యంగా వుంది కదూ? నిజంగా నిజం! హాస్యచిత్రాల దర్శకుడైన డేవిడ్ ధవన్ దర్శకత్వంలో వస్తున్న ఓ చిత్రంలో సచిన్ నటిస్తున్నాడు. అతని హీరోయిన్, సెక్సీ క్వీన్ ఊర్మిళామాతోండ్కర్. ఇంకా ఈ చిత్రంలో శర్మన్‌జోశీ, సాహిల్ ఖాన్, దక్షిణాది డాన్సుల హీరో ప్రభుదేవ కూడా వున్నారు. మరి ఇక్కడేం వీరవిహారం చేస్తాడో సచిన్, చూడాలంటున్నారు బాలీవుడ్ జనమే కాక అతని అభిమానులు కూడా!

ఎస్.

గుడివాడ కాలేజీలో అశోక్‌కు అడ్మిషన్ దొరికిన విషయం తెలియగానే అక్కడి కవి మిత్రుడు జూకంటి సత్యమూర్తికి ఉత్తరం రాస్తూ అందులో అశోక్ అనే విద్యార్థి పట్ల కాస్త శ్రద్ధ వహించమని కోరాను.

మొదటి ఏడు ప్రథమ శ్రేణిలో పాసయిన అశోక్ రెండోఏడు చదువుకోసం నా దగ్గరికొచ్చి రెండువేలు కావాలని అభ్యర్థించాడు. అప్పటికే రకరకాల ఖర్చుల్లో మునిగివున్న నా జేబులో కనీసం యాభైరూపాయలు కూడా లేవు. ప్రతిభావంతుడైన ఓ విద్యార్థి భవిష్యత్తు నాశనం కాకూడదన్న అభిప్రాయంతో తెలిసినవాళ్లను అప్పు అడిగాను. అప్పు పుట్టలేదు. అప్పటికి కొంతకాలం క్రితమే గృహాశ్రమంలో అడుగుపెట్టిన నా చేతివేలికి అత్తవారు పెట్టిన బంగారు ఉంగరం ఉండేది. దాన్ని కుదువ పెట్టుకుని కావల్సిన సొమ్ము యిచ్చే మహానుభావుడు కనిపించలేదు. కట్టుకున్న భార్యకు నిదానంగా నచ్చచెప్పుకోవచ్చని ఉంగరాన్ని అమ్మేశాను. రెండువేల ఆర్రూపాయలా ముప్పావలా వచ్చింది. అతనికి నాలుగు బుద్ధిమాటలు చెప్పి రెండువేల రూపాయలు అతనిచేతిలో పెట్టి మిగిలిన దాంతో ఓ టీ తాగి ప్యాకున్నర సిగరెట్లు కొన్నాను.

నేను పనిచేస్తున్న ఊరికి గుడివాడ చాలా దూరంలో ఉన్నా నా ప్రియమైన విద్యార్థి చదువుసంధ్యల గురించి అతడి ప్రవర్తన గురించి స్థూలంగా గమనిస్తూనే వున్నాను.

రాష్ట్ర సంగీతనాటక అకాడమీ వారి ప్రత్యేక బహుమతి స్వీకరించేటప్పుడు అష్టావధాని శివరామారావు పక్షపాతానికి గురయ్యారు. ఈ దుర్ఘటన విషయం అశోక్ చదువుకు అటంకంగా మారుతుందేమోనని మొదట్లో నేను కంగారు పడ్డాను. అయితే శివరామారావుగారి పెద్దకుమార్తె అలివేలమ్మ తన కూతురు మీనాక్షిని తమ్ముడికిచ్చి పెళ్లి చేయాలనే ఉద్దేశంతో తమ్ముడి చదువు బాధ్యతను తాను స్వీకరించింది. ఆమె భర్త వంశంలో వంశపారంపర్యంగా కనిపిస్తూ వచ్చిన రోగం మళ్లీ తమ కూతురిలో పునరావృతం కావచ్చని శివరామరావుగారు బాధపడుతూ మంచం పట్టారు.

అప్పటికే నేను వివాహితుణ్ని! తెలుగుభాషతో రాజీపడలేక పోయిన మా ఆవిడ 'ట్రాన్స్‌ఫర్ చేయించుకోడం. భాషరాని కారణంగా నాకు ఊపిరి కట్టేసినట్టుంది" అంటూ ప్రతీరోజూ పోరు పెట్టేది. నేను పెట్టుకున్న దరఖాస్తులకు స్పందించిన ప్రభుత్వం కర్నూలు జిల్లాకు చెందిన ఓ గ్రామానికి నన్ను బదిలీ చేసింది. పాత ఊరితో ఉన్న సంబంధ బాంధవ్యాల్ని వొదిలించుకుని చాలాదూరంలో ఉన్న కొత్తఊరిలో సర్దుకుపోవడానికి కొంతకాలం పట్టింది. క్రమంగా పాత జ్ఞాపకాలతో పాటు అశోక్ గురించిన జ్ఞాపకాలూ కూడా కుదించుకుపోయి ఉన్నాయో లేవో అనే స్థితికి చేరాయి. విత్తనంలోని వృక్షంలా, పాలలోని వెన్నలా అప్పుడప్పుడు ఉపన్యాసాల్లో మాటల్లో అశోక్ గురించి ప్రస్తావిస్తూ ఉపాధ్యాయ జీవిత సార్థకత పట్ల గర్వపడేవాడిని, పూర్వాశ్రమంలో అతనెలా వున్నా ఇప్పుడు అశోక్ గొప్పవ్యక్తిగానో, మహావిజ్ఞానిగానో, నిష్కామకర్మ యోగిగానో సమాజానికి సేవచేస్తూ వుండొచ్చని భావిస్తూ నిశ్చింతగా ఉన్నాను.

ఆగంతుకుడ్ని మరోసారి పరీక్షగా చూసి అతడే అశోక్ అని నిర్ధారణ చేసుకున్నాను. అతన్ని చూడగానే రెండుమూడురోజులుగా అతను ముఖం కూడా కడుక్కుని వుండడని, భోజనమూ చేసి వుండడని అనిపించింది. తైల సంస్కారం లేని జుత్తు మాని జడలు కట్టాడు. అతని స్థితికి ఓ క్షణం ఆశ్చర్యపోయాను. మరుక్షణం కరుణా సుడిగుండంలో కొట్టుకుపోతూ వాస్తవతీరం చేరిన వెంటనే "అశోక్... అశోక్" అంటూ ఆత్మీయంగా అతని చేతులు పట్టుకుని కుర్చీలో కూర్చోబెడుతూ "చెప్పవయ్యా... చెప్పు... ఏమిటి నీ కథ?" అంటూ పరమ విధేయుడైన విద్యార్థిలా అతని ముందు కుర్చీలాక్కుని

కూర్చున్నాను.

"సార్! మన సొసైటీ పాడైపోయింది సార్..." అంటూ ప్రారంభించాడు.

"మావో, లెనిన్ లాంటివాళ్లు మన దేశంలో పుట్టాల్సింది. అలాంటి అవకాశాలు చాలా వున్నాయి. అందుకోసమే మేము ఎదురుచూస్తున్నాము" అంటూ ఆకాశం నుంచి వర్షం ఏకధాటిగా కురిసినట్టు గడగడా చెప్పాడు.

అతను మాట్లాడుతున్నంతసేపు మావో, మార్క్స్, ఏంగెల్స్ మొదలైన వారి సూక్తులు విపరీతంగా వాడాడు. చైనా, రష్యా, క్యూబా, గీబా అంటూ అనేక దృష్టాంతాలను చూపాడు. అతను తెలుగులోనే కాక ఇంగ్లీషులోనూ సాధించిన పాండిత్యాన్ని గమనించి ఎంత గర్వపడ్డానో, సమాజమార్పు వల్ల అతనికి పట్టిన పిచ్చికి అంతే విచారం కలిగింది. నీల్లడిగాడు. తెచ్చిచ్చాను. ఆత్రంగా తాగి దీర్ఘంగా నిట్టూర్చాడు. మత్తెక్కినట్టు కనిపించాడు. అతడి ఎర్రటి కళ్లల్లో కోపం నిరాశ సరిసమానంగా వున్నాయి. అతనికి అనుకూలంగా మాట్లాడలేననిపించింది. ప్రతిక్రియగా ఓ నిట్టూర్పు విడవక ఇంకేం చేయగలను?

అతడి ఆలోచనలకు మద్దతు చూపడానికి కానీ, అసమ్మతి ప్రకటించడానికి కానీ వీల్లేని విచిత్ర పరిస్థితికి లోనయ్యాను. ఏ ఆలోచన కూడా స్పష్టమైన రూపాన్ని పొందక కంఠంలోనే కరిగిపోవటంతో నా అసహాయత నాకర్థమైంది. ఇది 'బలహీనత' అనటం సమంజసమేమో!

ఉపాధ్యాయునిలో మాతృహృదయం వుంటుందనటానికి నేనే సాక్షిని. అతని శరీరం నుండి వెలువడుతున్న మురికివాసన నాలోని మాతృప్రేమను జాగృతం చేసింది. అదే సమయంలో అతను "సార్! రెండు రోజులు నుంచి ఏమీ తినలేదు. చాలా ఆకలిగా ఉంది" అని అడిగేసరికి నాలోని మాతృహృదయం విలవిల్లాడింది. "ఒక్క నిమిషం..." అంటూ వంటింట్లోకి వెళ్లాను. వంటింటినే బార్సిలోనా ఒలింపిక్స్ క్రీడారంగంగా మార్చుకుని అంతర్జాతీయ క్రీడాకారుల్లా తిరుగుతున్న ఎలుకలు నా ప్రవేశంతో విసుగును, కంగారును వ్యక్తపరుస్తూ ఎక్కడ పడితే అక్కడ చప్పుడు చేయకుండా దాక్కున్నాయి. అక్కడున్న పాత్రలన్నీ తీసి చూశాను. ఖాళీపాత్రల శబ్దానికి అతని దృష్టి తీక్షణంగా మారుతోంది. నా ప్రియవిద్యార్థి క్షుద్బాధను తీర్చకుండా వుండగలనా? మా ఆవిడ దగ్గరికి వెళ్లి దోమతెర తొలగించి చూశాను. ఆమె దొంగనిద్ర నటించడం తెలుస్తూనే వుంది.

"అన్నపూర్ణా... అన్నపూర్ణా" అంటూ బంగారు దుద్దులు మెరుస్తున్న (గత నెలలో ఏరియర్స్ వచ్చినప్పుడు చేయించినవి) చెవిలో గుసగుసగా పిలిచాను. "ఏమిటీ?" అంది. "లే! కొంచెం పనుంది" అన్నాను. "ఏం పని?" అంది. "కాస్త వంట చేయాలి" అన్నాను. "నావల్ల కాదు. కావాలంటే మీరే వండండి. నాకు నడుము నొప్పి" అంటూ పక్కకు తిరిగి పడుకుంది. ఆమెను బలవంతం చేయడం సబబు కాదనిపించింది. మా గుసగుసలు అతనికి వినపడివుండవనే ఆశిస్తూ! అతడ్ని పుస్తకాలు తిరగేస్తూ వుండమని చెప్పి వంటింట్లోకి అడుగుపెట్టాను. వంటింటి షెల్ఫ్‌లో ఒక రకమైన అల్యూమినియం డబ్బాలు 'మగమహారాజువి మా లోపల ఏమేమీ వుందో గుర్తించగలవా?' అని సవాలు చేస్తున్నట్లున్నాయి. ఒక్కొక్క డబ్బాలో ఒక్కొక్క రకమైన పదార్థాలున్నాయి. అరసేరు బియ్యం కడిగి స్టౌమీద పెట్టాను. అంతలో అన్నపూర్ణ గొణుక్కుంటూ వచ్చి వంటింటి పెత్తనం చేతిలోకి తీసుకుంది. నేను మాట్లాడితే అతను వింటాడేమోనని అక్కడ్నుంచి మెల్లగా బయటికొచ్చాను.

అశోక్ షెల్ఫ్‌లోంచి పదిపదిహేను పుస్తకాలు తీసి తన ముందు పరుచుకుని కూర్చున్నాడు. ఆ పుస్తకాలన్నీ ఒకేసారి చదవడానికి ప్రయత్నిస్తున్నవాడిలా కనిపించాడు. అతని కళ్లు అతివేగంగా పుస్తకాలపై నుండి పుస్తకాలకు కదులుతున్నాయి. క్షణానికోసారి గడ్డాన్నో లేదా తన దేహంలో ఓ భాగాన్నో రుద్దుకుంటున్నాడు. అప్పుడప్పుడు నావేపు తీక్షణంగా చూస్తున్నాడు. నాకు అదోలా అనిపించింది. తన అనిరీక్షిత ఆగమనం వల్ల నాకు ఇబ్బంది కలిగి వుండొచ్చన్న భావం అతని చూపులో ప్రతిఫలించింది.

అతను హఠాత్తుగా "సార్! నా రాక మీకు ఇబ్బందిగా వుందేమో..." అని జేబులోంచి ఓ సిగరెట్టు బయటకు లాగి "ఇఫ్ యు డోంట్ మైండ్..." అన్నాడు. ఆ తర్వాత అక్కడ బల్లమీద వున్న అగ్గిపెట్టె తీసుకుని సిగరెట్టు వెలిగించుకున్నాడు. ఓ క్షణం అతని చేతులు విచిత్రంగా కంపించాయి. గుండెల్నిండా పొగపీల్చి వదిలాడు. పొగ దట్టంగా రూమంతా కమ్ముకుంది.

"మీకు విసుగ్గా వుందేమో. దయచేసి నన్ను క్షమించండి. రాక తప్పలేదు. నాకు మరోదారి కనిపించలేదు..." అన్నాడు.

అభిమానంగా అతని భుజాన్ని తడుతూ, "నీవు నాకు తమ్ముడిలాంటి వాడివి" అన్నాను. "మేమిక్కడ వుంటున్నట్టు నీకెలా తెలిసింది" అని అడిగాను. "మాకు అన్ని విషయాలు తెలుస్తాయి" అన్నాడు. "ఇక్కడ మా పార్టీ వర్కర్లున్నారు" అన్నాడు. "వాళ్లంతా పోలీసుల కళ్లుగప్పి అండర్‌గ్రౌండ్‌కి వెళ్లిపోయారు" అన్నాడు. మళ్లీ నా వేపు చూశాడు.

నేను నిర్వికారంగా వుండిపోయాను.

"ఇదంతా ఎందుకు?" అన్నాను.

"పోరాటం"అన్నాడు. "బూర్జువా వ్యవస్థకు విరుద్ధంగా తీవ్ర పోరాటం" అన్నాడు. అతను మాట్లాడుతున్నట్లు అనిపించలేదు. విస్ఫోటం చెందుతున్నట్లనిపించింది. గాభరాగా అనిపించింది. అతని గురించి అడగాలనుకున్న ఎన్నో ప్రశ్నలు



**కొడుకు కాదు, తండ్రే హీరో!**

ఇదేమిటనుకుంటున్నారా? ముంబయిలో తుషార్‌కపూర్ బజార్లో తిరిగినా ఎవ్వరూ గుర్తు పట్టరు. అట్లాంటి వాడు హీరో అయినప్పుడు కూరలమ్ముకునేవాడు హీరో కాకూడదా ఏం? అని కూడా అడుగుతారట. అంత మామూలు మొహం మనవాడిది. ఓ సారి తల్లితో బజారులో తిరుగుతున్న తుషార్‌ను ఎవరూ గుర్తు పట్టలేదు. పైగా ఓ చిన్న తమాషా జరిగింది. తననెవరూ గుర్తు పట్టనందుకు మొహం వేలాడేసుకొచ్చిన తుషార్‌కు అక్కడి దృశ్యం షాక్ తినిపించింది. కారులో కూర్చున్న తుషార్ తండ్రి జీతేంద్రను యువతీయువకులు చుట్టుముట్టి ఆటోగ్రాఫులు తెగ అడుగుతున్నారట. పైగా అతని చిత్రాల్లోని నటనను అప్పుడక్కడ మెచ్చేసుకుంటున్నారట కూడా. తుషార్ మొహమెలా అయ్యుంటుందో ఊహించండి. అందుకే మనవాళ్లన్నారు పాత బియ్యం రుచెక్కువ అని!

ఎస్.

గొంతులోనే వుండిపోయాయి. నా పెదవులు దాటి బయటికి రాలేదు.

అదే సమయంలో కరెంటొచ్చింది. విపరీతమైన కాంతితో లైట్లు వెలిగాయి "సార్! దయచేసి లైటు ఆఫ్ చేయిండి. బుడ్డిదీపం చాలు" అంటూ నేను జవాబిచ్చేలోగా తనే చప్పున లైటాఫ్ చేశాడు. "నేను ఇక్కడ వున్నట్లు పోలీసులకు తెలిస్తే మీరు ప్రమాదంలో పడతారు" అన్నాడు. "అశోక్ నీవేమంటున్నావు" అన్నాను. "ఔనుసార్ ఇందులో ఆశ్చర్యపడాల్సినది ఏమీ లేదు. పోలీసులు నామీద ఓ అబద్ధపు హత్యానేరాన్ని ఆరోపించి నన్ను అరెస్టు చేశారు" అన్నాడు.

పోలీసులంటే చిన్నప్పట్నుంచీ భయపడేనేను మరింత కంగారుపడ్డాను. కిటికీ రెక్కలు జాగ్రత్తగా వేసొచ్చాను. బుడ్డిదీపపు వెలుతురులో అతని నీడ గోడమీద పరుచుకుని భయాన్ని పుట్టిస్తోంది. ఒకప్పుడు ప్యాంటు కూడా మార్చుకోవడం తెలియని మా శిష్యోత్తముడు ఇప్పుడు సమాజాన్ని అమూలాగ్రంగా మార్చడానికి పోరాడుతూ వుండటాన్ని ఎలా అర్థం చేసుకోవాలో తెలియలేదు. ఓ వైపు అందర్నీ బూర్జువాలు అని భావిస్తున్న ఈ మహాశయుడు బహుశా నా నుదుటి మీద కూడా ఇదే లేబిల్‌ని తగిలించి వుంటాడనిపించింది.

పోలీసుల అన్వేషణలో వున్న ఈ వ్యక్తి నన్ను కూడా అదే దృష్టితో చూస్తున్నాడేమోనని జంకు కలిగింది. అదే సంశయంతో నేను ఓ క్షణం లోపలికి మరో క్షణం హాల్లోకి తిరుగుతూ, అప్పుడప్పుడు గాఢనిద్రలో వున్న పిల్లల్ని ముద్దాడుతూ వుండిపోయాను. తర్వాత వంటింట్లోకి అడుగుపెట్టగానే నా భార్య చెవిలో నోరుపెట్టి అంది "మీకు ఎలాంటి స్టూడెంట్లు వున్నారండీ... అయ్యో దేవుడా! పోలీసుల కంటపడితే మన గతేమీ కాను..."

ఆమెను నేనేమని సమాధానం ఇవ్వాలి. కూర అలా వుండాలి, చట్నీ యిలావుండాలి, నెయ్యి వుందా లేదా? అంటూ మాట మార్చాను. కుక్కర్ శబ్దం గట్టిగా వినిపించకుండా వుండటానికి నానా తంటాలు పడాల్సి వచ్చింది. వంట పూర్తయ్యేలోగా అశోక్ స్నానం చేస్తే బాగుంటుందని అనుకుంటూ బయటికొచ్చి "అశోక్ స్నానం చేయవయ్యా" అన్నాను. "వద్దుసార్! దగ్గర్లో పోలీసు విజిల్ వినిపిస్తోంది. అయినా వేసుకోవడానికి నాదగ్గర మరో జత దుస్తులు లేవు" అన్నాడు. "నిన్ను రక్షించే బాధ్యత నాదయ్యా! ఇంకేమీ ఆలోచించక" అంటూ అతనికి బాత్రూం చూపాను. టవల్, సోపు, నీళ్లు బ్రష్ ఎక్కడున్నాయో చూపించాను. వంటింట్లోకి వచ్చి షాంపూ ఎక్కడుందని ఆమెను అడిగాను. కొద్దిక్షణాలు వాదులాడుకున్నాక ఆమె షాంపు తెచ్చిచ్చింది. షాంపు తీసుకెళ్లి అశోక్ ఇచ్చి "తలంటుకో అశోక్, ఫ్రెష్ అవుతావు" అన్నాను.

స్నానాంతరం అతను తొడుక్కోటానికి ఓ జత దుస్తులు కావాలి కదా! ఏదైనా పాతప్యాంటు, పాత షర్టు ఇవ్వండి. అంటూ ఆమె పోరుపెడుతున్నా, వినిపించుకోకుండా పోయిన నెలలో కుట్టించిన కొత్త ప్యాంటు, షర్టు వాడని ఓ కొత్త అండర్‌వేర్, బనీయన్ తీసి స్నానం ముగించుకొచ్చిన అశోక్‌కు ఇచ్చాను. మొదట్లో వద్దని నిరాకరించినా, ఆ తరువాత తీసుకొన్నాడు. అతను ఆ దుస్తులు వేసుకుని, తల దువ్వుకున్నాక కాస్త సౌమ్యంగా అగుపించాడు. "సార్, తెల్లవారేలోపున నా బట్టలు కాల్చేయండి లేదా మీరు ఇబ్బందుల్లో పడతారు" అని హెచ్చరిస్తూ తన జీవితాన్ని అర్థానికి దూరంగా వుంచినవాడిలా నేను ఇచ్చిన అర్థాన్ని బల్లమీద బోర్లా పెట్టాడు. ఒకవేళ ఈ విషయాన్ని నా భార్యకు చెబితే "రహస్యంగా బట్టల్ని కాల్చమంటే గుట్టుగా శవాల్ని కాల్చడమే" అని అనకుండా వూరుకోదు. ఆ ఆలోచనతో నేనే స్వయంగా రక్తపు మరకలతో వున్న అతడి దుస్తుల్ని మూటకట్టి జాగ్రత్తగా దాచిపెట్టాను. వంట పూర్తయినట్టు అక్కడ్నుంచి వస్తున్న గుమగుమలే చెప్పాయి. వంటింట్లోకి అడుగుపెట్టాను. "నేరస్తులకు అన్నంపెట్టి మరో నేరాన్ని చేయలేను" అందామె. "నా సంతోషంతో భాగం పంచుకోవడం నేరమెలా అవుతుంది?" అన్నాను. అలా ఆమె చెవులను నేను, నా చెవులను ఆమె గుత్తకు తీసుకున్నట్లు గుసగుసలాడాము. ఎలాగైతేనేం భోజనం వడ్డించటానికి చివరికి ఆమె ఒప్పుకుంది. నేను పిలిచిన వెంటనే అశోక్ వచ్చి విస్తరి ముందు కూర్చున్నాడు. బహుశా అతనికి గడుస్తున్న ఒక్కొక్క క్షణం ఒక్కొక్క యుగంగా వున్నట్టుంది. వడ్డించడంలో నేను ఆమెకు సహకరించసాగాను. ఎన్నడైనా అన్నాన్ని చూశాడో లేదో అన్నట్టు గబగబా తినడం చూసి నా కళ్లు చెమ్మగిల్లాయి. మా అంతరాత్మలే అశోక్ రూపంలో ఆకలిగొన్నట్టు అనిపించింది. దాన్ని తీర్చడంలో మాదో చిన్న ప్రయత్నం మాత్రమే, ఇది! దీనివల్ల కలిగే సంతోషానికి సాటియైనదేదైనా వుందా?

మేము వడ్డిస్తూ వడ్డిసూ అలసిపోలేదు. అయితే అతను వుల్లని మజ్జిగ అన్నంలోకి కలుపుకుని తిని తృప్తిగా త్రేన్చాడు. ఆ శబ్దంతో గదంతా మారుమ్రోగింది. ఆ సద్దులో మా ఇద్దరి



## సల్మాన్ నాటకం

రెండు సార్లు జైలుయాత్ర చేసి వచ్చి కొంత కాలం ఏమీ ఎరగనట్లుగా మౌనం వహించిన బాడీఖాన్ సల్మాన్, ఇటీవల మళ్లీ విజృంభించాట్ట. తాగేసి రాత్రి వేళల్లో ఇరుగుపొరుగుల నిద్ర చెడగొడుతున్నాట్ట. షూటింగు ముగించుకుని బాగా తాగేసి వచ్చిన సల్మాన్, తన కారు చూసి గేటు తెరవటం కాస్త ఆలస్యమైనందుకు వాచ్‌మన్‌ను నానా తిట్లూ తిట్టాట్ట. తట్టుకోలేని వాచ్‌మన్ కూడా నోరు చేసుకోగానే, స్టార్‌కు వాచ్‌మన్ ఎదురు చెబుతాడా అన్న కోపంతో, గట్టిగా కేకలు పెట్టి ఇరుగుపొరుగులను కూడా లేపేశాట్ట సల్మాన్. ఇంతలో అటొచ్చిన అతని తమ్ముడు సోహెయిల్‌ఖాన్ అతన్ని లోపలికి లాక్కెళ్లాట్ట. ఇంట్లో కూడా సల్మాన్ ప్రవర్తన చిత్రంగా వుంటూందట. ఈ మధ్య సల్మాన్ తనలో తనే మాట్లాడుకోవటం, రాత్రులు ఐశ్వర్యకు ఫోన్ చేసి కాసేపు ప్రేమసంభాషణ చేసి తరువాత బూతుల్లోకి దిగుతున్నాడనీ, ఓ సారి ఐశ్ మీది కోపంతో తన మొబైల్‌ను నేలకేసి విసిరి కొట్టాడనీ కూడా చెప్పుకుంటున్నారు. ఒంటరిగా వున్నప్పుడు సైతం తనలోతనే మాట్లాడుకుంటూ, తిట్టుకుంటూ, గొణుక్కుంటూ వున్నాట్ట కూడా. కాస్త పిచ్చి కాని ఎక్కిందేమోనని అనుమానం కలగటం సహజం. కానీ, షూటింగులప్పుడు మాత్రం హాయిగా మామూలు మనిషిలా వుంటాట్ట. మరి ఐశ్వర్య దగ్గరికి చేరటానికి ఇదో రకం ఎత్తో, నాటకమో, మరోటో అనుకుంటున్నారట.

ఎస్.

పట్ల కృతజ్ఞతా భావం స్పష్టంగా కనిపించింది. ప్రపంచాన్నే గెలవగలనన్న ఆత్మవిశ్వాసం అతని కనుల్లో మెరవసాగింది. మేము పెట్టిన ఆహారం వల్లనైనా అతను మంచి పనులు చేసేవాడవ్వాలని మనస్సులోనే ప్రార్థించాను.

అశోక్ తన పక్కనున్న సంచిలోంచి ఓ పుస్తకాన్ని తీసి నాకు ఇస్తూ "నేను రాసినకథలు, వీలైతే చదవండి" అన్నాడు. "గౌరిఅనే కలం పేరుతో రాస్తున్నాను" మళ్లీ అన్నాడు. "గౌరీ రాసిన అనేక కథలను పత్రికల్లో ఇదివరకే చదివాను, సమాజంపట్ల గౌరి అభిప్రాయాలు నేను మెచ్చుకున్నవే! నేను చదవడమే కాకుండా నా మిత్రుల్ని కూడా ఆ కథల్ని చదవమని ప్రోత్సహించాను. ఒకవేళ నేను కథలు రాస్తే 'గౌరి'లా రాయాలని చాలాసార్లు అనుకున్నాను. 'గౌరి' అనుమతితో కథలను అనువదించడానికి గతంలో ఓసారి ప్రయత్నమూ చేశాను. అయితే అది సాధ్యం కాలేదు. 'స్త్రీ' పేరు ముసుగులో ఓ మగవాడు రాస్తున్నట్టు నాకు ఆధారం లభించింది. కథాశైలిలో స్త్రీ సహజమైన కోమలహృదయం లేకపోయినా ప్రతీ కథ ఓ కొత్త అనుభవాన్ని ఇచ్చేది. అలాంటి కథలు రాసిన వ్యక్తి, నేను మెచ్చుకునే నా అభిమాన విద్యార్థి అని తెలిసాక ఆ క్షణంలో నాకు కలిగిన సంతోషాన్ని ఎలా వ్యక్తం చేయాలో తెలియలేదు. ప్రేమతో అతన్ని దగ్గరకు తీసుకుని కౌగిలించుకున్నాను. అభిమానంతో భుజాన్ని తట్టాను. అయితే నా ఉత్సాహం పట్ల అతనిలో ఎలాంటి కుతూహలం కనిపించలేదు. మరమనిషిలా నుంచోనున్నాడు. పులినోటి నుంచి తప్పించుకున్న జింకలా అతను కంగారుపడుతున్నట్టు అనిపించింది. ఇలాంటి శిష్యుల్ని కలిగిన నేను ధన్యుణ్ని అన్నట్టు నా ధర్మపత్నివేపు చూశాను.

అశోక్ వెళ్లడానికి సిద్ధమవుతూ నావేపు ఓసారి, నా భార్యవేపోసారి దృష్టి సారించాడు. పిల్లి, ఎలుకలవైపు చూసేలా...

నా నుంచి అతను ఇంకేదో కోరుతున్నట్లు అనిపించింది. నా దగ్గర ఎందుకు సంకోచిస్తున్నాడో అర్థం కాలేదు. యాభై అడిగితే నూరు ఇచ్చే మనసున్న వాడ్ని. అంతలో అతను "మిమ్మల్ని మరీ ఇబ్బంది పెడుతున్నందుకు నన్ను క్షమించాలి. నాకు మనుషుల కంటే సంఘం ముఖ్యం, పార్టీ ముఖ్యం, పోరాటం ముఖ్యం" అన్నాడు. అతను మాట్లాడే తీరుకు నాలో భయమూ, విసుగూ కలిగాయి. అంతే కాకుండా మనసు ఓ మూలలో సంతోషపు అల ఎగిసిపడింది. గొప్ప యోగి అవుతాడనుకున్నాను. కాని ఏ.కె.47 రైఫిల్ గర్జించినట్లు మాట్లాడుతున్నాడు కదా అని అనుకున్నాను.

అతను మళ్లీ నోరు విప్పాడు "ఇప్పుడు నాకు ఐదువేల రూపాయలు కావాలి. సంఘం కోసం, జస్ట్ పదినిమిషాల్లో ఆ డబ్బుకావాలి" అన్నాడు.

అతని మాటలకు నిర్ఘాంతపోయాం.

"అశోక్! అంత డబ్బు మా దగ్గరెక్కడుంది..." అంటూ నేనేదో చెప్పబోతుండగా, "నగదు రూపంలో లేకుండా ఆ సొమ్ముకు సరిపడే నగలైనా పర్వాలేదు" అంటూ నా భార్యవేపు చూశాడు. అప్పటికే ఆమె మాటలు రాని మూగదయ్యింది. మేమిరువురం పరస్పరం ముఖాలు చూసుకున్నాం. "అశోక్! మా పరిస్థితి నీకెలా వివరించాలి?" అన్నాను.

"అర్థమవుతుంది సార్! మీకు గవర్నమెంట్ ఉద్యోగం వుంది. తక్కువ శ్రమతో ఎక్కువ సంపాదిస్తున్న పగటి దోపిడీ దొంగల్లో మీరు ఒకరు..." అతను ఇంకా ఏదో చెప్పబోతుండగా, "చాలు! అర్థమైంది... నీవు చెప్పదలచుకున్నది అర్థమైంది..." అన్నాను.

ప్రతిఘటించినా ప్రయోజనం వుండదనిపించింది. ఆ మధ్యనే అందుకున్న జీతం డబ్బులు తెమ్మని నా భార్యకు చెప్పాను. ఆమె భయపడుతూనే రెండువేల ఆరు వందల ముప్పై ఆరు రూపాయల యాభై పైసలు తెచ్చి ఇచ్చింది. ఆ డబ్బు తీసుకుని మళ్లీ తీక్షణంగా చూస్తూ, "మీ శ్రీమతిగారి చేతుల్లో వున్న ఆ రెండు బంగారు గాజులు ఇస్తే సరిపోతుంది" అన్నాడు.

"తీసివ్వు" అన్నాను.

"ఇవ్వను" అంది.

"ఇస్తావా లేదా?" అంటూ కోప్పడ్డాను.

చివరికి నేనే ఆమె చేతుల్లోంచి గాజులు తీయడానికి పూనుకున్నాను. గాజులు తీసి ఇచ్చాక అప్పటివరకు మేము పొందిన టెన్షన్ ఆ క్షణ మే ఉపశమించినట్టు అనిపించింది.

"అశోక్, దేన్ని సరిగ్గా అర్థం చేసుకోలేని స్థితిలో వున్న నా ప్రియమైన అశోక్..." అంటూ బాధతప్త హృదయంతో అతన్ని గట్టిగా నా గుండెలకు హత్తుకున్నాను.

అతని మనసులోని బాధ తడిరూపంలో కళ్లల్లోకి పొంగివచ్చినట్లు అనిపించింది.

"కొద్దిసేపట్లో తొలికోడి కూయొచ్చు. వెళ్లిపో..." అన్నాను.



## ఇవి తబలాలా, టేబుళ్లా?

ఇవాళ ఫర్నీచర్ ప్రపంచంలో కూడా బాగా మార్పులొచ్చేశాయి. ఎప్పటి కప్పుడు సరి కొత్త ఫర్నీచర్ కావాలని అందరూ కోరుకుంటున్నారు. మన దేశంలో రాజుల కాలం నుంచీ వున్న ఫర్నీచరును, నేడు అత్యంతాధునికంగానూ, పోష్‌గానూ అనుకుంటూ ఓల్డ్ ఈజ్ గోల్డ్ అనే పద్ధతిలో మళ్లీ ప్రచారంలోకి తెస్తున్నారు. వెదురు ఫర్నీచర్ మీద విపరీతమైన వ్యామోహం ఏర్పడింది. వీటిని మెయిన్‌టెయిన్ చెయ్యటం సులువు కనుక వీటినే అందరూ వాడాలనుకుంటున్నారు. వీటికి నీరు తగిలితే ఉబ్బిపోయి, విచ్చిపోయి ఆకారాలు ఎందుకూ పనికి కాకుండా పోతాయి. కనుక నీటిని వీటి చుట్టుపక్కలకు రాకుండా జాగ్రత్త పడాలి. పేము, వెదురు వస్తువులు కొనుక్కునేటప్పుడు వీటి జాయింట్లను బాగా పరిశీలించాలి. జాయింట్లు సరిగ్గా లేకపోతే కూర్చోగానే రెండుగా విరిగిపోవచ్చు, ఒరిగిపోవచ్చు. అందుకని జాగ్రత్తగా చూసుకుని, కొనుక్కోవాలి. మన పాత సినిమాల్లో, పెద్ద సైజు మద్దెలలు, భేరీలు, వీణలు వగైరా సంగీతవాద్యాల మీద డాన్సులూ, గట్రా చూపుతుంటారు. అట్లా మనం కూడా ఎందుకు ముచ్చట తీర్చుకోకూడదనుకున్నారో ఏమో, కొందరు కళాకారులు తబలాల్లా కనిపించే పేము ఫర్నీచర్‌ను తయారు చేశారు. చూట్టానికే చాలా ముచ్చటనిపిస్తుంది. మరి కూర్చుంటే ఎంతానందంగా వుంటుందో?

ఎస్.

అతను ఇంటినుండి బయటపడి వీధి చీకట్లో కరిగిపోయాడు.

అతను విడిచి వెళ్లిన ఆ యింటి నిశ్శబ్దంలో నేనూ నిట్టూర్పు కూడా వొదల్లేదు. ■